GOVT. DEGREE COLLEGE, KOLLAPUR

BEST PRACTISE

3

Feb 15th 2021

# మిర్చితో మూడింతల లాభం!

**ప్రత్యామ్నాయ పంటలతోనే అధిక లాభాలు పొందవచ్చని పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన ఓ యువ రైతు నిరూపిస్తున్నాడు. ఒక్క మిర్చి పంట మాత్రమే సాగు చేసి, రూ. 6 లక్షలు ఆర్జించాడు. ఊహించని లాభాలు అందుకొని, వ్యవసాయం దండుగ కాదనీ.. పండుగలా మార్చుకోవచ్చనీ చెబుతున్నాడు.**

**తెలంగాణలో** సాగు నీరు పెరగడంతో రైతులంతా వరివైపు మళ్లారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్దమొత్తంలో వరి దిగుబడి వచ్చింది. అయితే, ధాన్యం కొనుగోలుకు కేంద్రం ముందుకు రాకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మారాలని ప్రభుత్వం సూచించింది. వ్యవసాయ శాఖ అధికారులు సమావేశాలు నిర్వహించి, ఈ దిశగా రైతులకు అవగాహన కల్పించారు. అధికారుల సూచనతో కొందరు రైతులు పంట మార్పిడి చేశారు. తమ భూముల రకాలను బట్టి పంటలను ఎంచుకున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంటలను సాగుచేసి, ఆశించిన ఫలితం పొందారు.



### మిర్చితో ఆరు లక్షలు..

ప్రభుత్వ సూచనతో కొలనూర్ గ్రామానికి చెందిన సల్పాల సంపత్ పంట మార్పిడికి ముందుకొచ్చాడు. వరికి బదులుగా మిర్చి సాగుచేశాడు. తనకు ఎకరంన్నర భూమి ఉండగా, ఎకరంలో మిర్చి పంట వేశాడు. గత సెప్టెంబర్‌లో మొక్కలు నాటాడు. దాదాపు రూ. 1.68లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. నాలుగున్నర నెలల్లోనే పంట చేతికి రాగా, 30 క్వింటాళ్ల దిగుబడి అందుకున్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మిర్చి పంటకు మంచి డిమాండ్ వచ్చింది. వారం, వారం పచ్చిమిర్చిని తెంపి స్థానిక అంగడిలో విక్రయించాడు. ఎండుమిర్చిని గ్రామాలు, పట్టణాల్లో అమ్మాడు. క్వింటాల్‌కు రూ.20వేలు దాకా వచ్చింది. రూ. 1.68లక్షల పెట్టుబడి పెడితే, దాదాపు రూ.6 లక్షల వరకు ఆదాయం ఆర్జించాడు.



సల్పాల సంపత్
యువరైతు

...✍ బాలసాని శ్రీనివాస్

By :
G. Shivani

Date :- 16-02-

# ఆకుకూరలు @ శామీర్‌పేట

## వంద కుటుంబాలకు ఆధారం



ఆకుకూరల సాగులో శామీర్‌పేట రైతులు దూసుకెళ్తున్నారు. గ్రామంలో ఏ చేను చూసినా, పచ్చని ఆకుకూర పంటలతో కళకళలాడుతూ కనిపిస్తున్నది. ఒకప్పుడు వరి మాత్రమే వేసే ఇక్కడి రైతులు, అధికారుల సూచనతో సంప్రదాయ పంటలకు స్వస్తి పలికారు. కూరగాయలు, ఆకుకూరలు సాగుచేస్తూ వ్యవసాయంలో లాభాలు చూస్తున్నారు. ఎక్కువ మంది ఆకుకూరలే పండిస్తుండటంతో శామీర్‌పేట ఆకుకూరల గ్రామంగా మారిపోయింది. గతంతో పోలిస్తే రైతులు తక్కువ శ్రమతో ఎక్కువ లాభం వచ్చే పంటలపై దృష్టి పెడుతున్నారు. అందులో భాగంగా తక్కువ విస్తీర్ణంలో నామమాత్రపు పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా వినూత్న సాగును మొదలుపెట్టారు. ఇలా గ్రామానికి చెందిన దాదాపు వంద మంది రైతు కుటుంబాలు ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తూ వస్తున్నారు. గ్రామం మొత్తం కలిసి 100కు పైగా ఎకరాల్లో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు.

### సీజనల్ పంటలతోనే..

శామీర్‌పేట రైతులు సీజన్‌కు అనుగుణంగా ఆకుకూరలను సాగుచేస్తూ సిరులు పండిస్తున్నారు. వరి, ఇతర వాణిజ్య పంటలకు నీటి వినియోగం ఎక్కువ. పంట వేసినప్పటినుంచీ చీడపీడల బాధా ఎక్కువే. అయితే తక్కువ నీటితోపాటు పెద్దగా చీడపీడల బాధ లేని ఆకుకూరలు సాగు చేస్తూ, అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. వచ్చిన దిగుబడిని తమ పంట చేల వద్దే విక్రయిస్తున్నారు. మిగిలిన కూరగాయలను జిల్లా కేంద్రంలోని మార్కెట్‌కు తరలిస్తున్నారు. దళారులకు ఇవ్వకుండా రైతులే స్వయంగా తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు




### ఆకుకూరలే ఆదరణ..

నాకు రెండెకరాలకు పైగా పొలం ఉంది. ఎకరం దాకా ఆకుకూరలు వేసినం. గతంలో వరి వేసేది. ఎప్పుడూ ఒకే పంట కాకుండా కొత్తగా వేద్దామని ఆకుకూరలు సాగు చేశాం. వరి కంటే ఎక్కువ లాభాలు వస్తున్నాయి. ఏడాదికి లక్షకు పైగా సంపాదించుకున్నం. నాలుగు నెలలకు ఒక పంట మారుస్తూ, తీరొక్క ఆకుకూరలు సాగు చేస్తున్నం. వచ్చిన పంటను జనగామ తీసుకుపోయి, మంచి ధరకు అమ్ముకుంటున్నం

• ఏదు లక్ష్మి, శామీర్‌పేట

Date :- 17-02-21

# జిల్లాలకు 4 లక్షల టన్నుల యూరియా



[illegible]

By :-
B. Dravalika

OC 6

Date :- 18-02-2

# మిరపకు తోడు
# కాలిఫ్లవర్



ఒక పంటకు మరో పంట తోడు. అంతర పంట విధానం.. రైతులకు అదనపు ఆదాయ మార్గం. కూరగాయలు పండించే రైతులు మిర్చిలో అంతర పంటగా కాలిఫ్లవర్ సాగు చేపడితే మంచి దిగుబడి సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒక వరుసలో మిర్చి, మరో వరుసలో కాలిఫ్లవర్ సాగు చేపట్టాలి. మిర్చి పంట దీర్ఘకాలికమైనది. ఏడాదిపాటు సాగు చేయాలి. కాబట్టి అంతర పంటగా శీతకాలంలో తక్కువ సమయంలో, ఎక్కువ దిగుబడిని ఇచ్చే కాలిఫ్లవర్‌ను సాగు చేయడం లాభదాయకం. ఈ విధానంలో మొక్కలకు తప్ప పెద్దగా పెట్టుబడి పెట్టాల్సిన పనిలేదు. మిర్చి దిగుబడి ప్రారంభమయ్యేలోపు కాలిఫ్లవర్ చేతికొస్తుంది. ఆ తర్వాత తీగజాతి పంటలు సాగు చేసుకోవచ్చు. ఇలా ఏడాది పొడవునా, పంటలను మారుస్తూ మంచి దిగుబడి, అధిక రాబడి సాధించవచ్చు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఒక పంటలో నష్టం వాటిల్లినా, మరో పంట రైతులను ఆదుకుంటుంది.

**సాగు ఇలా..**

ఎకరాకు 7,500 మొక్కలు అవసరం. పెట్టుబడి రూ.40 వేల నుంచి రూ.60 వేలు అవుతుంది. ఎకరాకు నాలుగు నుంచి ఆరు టన్నుల దిగుబడి వస్తుంది. టన్ను రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. పంట నాటిన 45-60 రోజుల్లో దిగుబడి మొదలవుతుంది.

By :- Habeeba

Date :- 19-02-21

# బోడకాకరతో బోలెడు లాభాలు!

**భద్రాద్రి జిల్లాలో 350 ఎకరాల్లో సాగు**

**బోడకాకర** సాగును అన్ని పంటల కంటే ముందుగానే (మే నెలలోనే) ప్రారంభిస్తారు. రెండు నెలల్లోనే పంట చేతికొస్తుంది. ఆరు నెలల వరకు దిగుబడి ఉంటుంది. సీజన్, డిమాండ్‌ను బట్టి కిలో రూ.80 నుంచి రూ.200 వరకూ ఉంటుంది. సీజన్ ముగిసే నాటికి రూ.200కు పైగా పలుకుతుంది. అధిక మొత్తంలో దిగుబడి వచ్చే బోడకాకరలో పోషకాలు, ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అందుకే వినియోగదారుల్లో దీనికి ఆదరణ ఎక్కువ.

### రైతుల ఆసక్తి..

ఇతర కూరగాయలతో పోలిస్తే బోడకాకర సాగు మంచి లాభదాయకం. దీన్ని సాగు చేసిన రైతుకు నష్టమనేది లేకపోవడం విశేషం. దిగుబడి తగ్గితే.. లాభంలో తగ్గుదల ఉంటుంది కానీ, నష్టం మాత్రం రాదు. ఒక ఎకరంలో బోడకాకర సాగు చేసే రైతుకు 4 నుంచి 6 నెలల కాలంలో కనీసం రూ. 4లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. దిగుబడి పెరిగితే ఆదాయం రూ. 6 లక్షలకు చేరుతుంది. ఎకరానికి కనీసంగా 40-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కేజీ ధర కనీసంగా రూ.100 లెక్కించినా, 40 క్వింటాళ్లకు రూ.4 లక్షల ఆదాయం వచ్చినట్లే! అందుకే, వరికి ప్రత్యామ్నాయంగా బోడకాకరను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

### మంచి లాభాలు..

**వరికి** ప్రత్యామ్నాయంగా బోడకాకర పంట సాగు చేస్తున్నాను. రూ.57 వేల వరకూ ఖర్చవుతుంది. దానిపై ఎకరానికి ఏటా రూ.4 లక్షల ఆదాయం పొందుతున్నా. ఈ ఏడాది బోడకాకరలో అంతర పంటగా ఉల్లిగడ్డ సాగు చేస్తున్నా. మంచి దిగుబడి వచ్చింది. రైతులు వరిని వదిలి ఇతర పంటల వైపు మళ్లాలన్న సీఎం కేసీఆర్ పిలుపు వల్ల మంచి లాభాలు వస్తున్నాయి.

• **కణతాల శ్రీనివాసరావు,**
రైతు, గంగాపురం



### రూ.లక్ష సబ్సిడీ..

బోడకాకర సాగు చేసే రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఇందుకోసం రూ.లక్ష వరకూ సబ్సిడీ ఇస్తున్నది. బోడకాకర సాగుకు ముఖ్యంగా కావాల్సింది పందిళ్లు. వాటి ఏర్పాటుకు గతంలో ఉద్యాన శాఖ ద్వారా రాయితీలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఈజీఎస్ ద్వారా ఎకరానికి రూ.లక్ష వరకు సబ్సిడీ ఇస్తున్నారు. భద్రాద్రి జిల్లాలోని టేకులపల్లి, సుజాతనగర్, ఇల్లెందు, అశ్వాపురం, బూర్గంపహాడ్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, జూలూరుపాడు, అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో 350 ఎకరాల విస్తీర్ణంలో బోడకాకరను సాగు చేస్తున్నారు.

... గంగారపు శేషయ్య



By :- Arshiya